Regd No H/NL 16          విడిప్రతి 40 పైసలు          శుక్రవారం 26 9-75

రంజాన్, దశరా
పండుగలకు, పెండ్లిండ్లకు అధునాతన పట్టు చీరలు, వెంకటగిరి చీరలు వాయిల్ చీరలు కొత్త డిజైనులలో వచ్చియున్నవి.
ఒక పర్యాయం దర్శించుడు.
శ్రీ నవీన్ వస్త్రాలయ
ట్రంకురోడ్డు - నెల్లూరు
ఫోను : 838.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
సంపుటి 47          సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి          సంచిక 39

మీరూ చూడండి
ముత్యాల ముగ్గు
శ్రీనివాసమహల్
నెల్లూరు

# మంత్రివర్గపునర్నిర్మాణంపై ఆలోచనలు!

## అత్యవసరపరిస్థితి అడ్డురాకపోతే మార్పులు, చేర్పులు?

కాలచక్రం గిరగిరా దొర్లిపోతూంది. దేశంలో రాజకీయాలన్నీ కేంద్రప్రభుత్వం, కేంద్రనాయకుల చుట్టూ పరిభ్రమిస్తున్నాయి. అత్యవసర పరిస్థితి కారణంగా దేశమంతటా నిశ్చలత్వం, ఒకవిధమయిన ప్రశాంతత ఏర్పడింది; అన్ని పరిస్థితులూ నిలకడకు వచ్చాయి.

ప్రభుత్వ యంత్రాంగం క్రమమైన పద్ధతిలో సాగుతూంది. ఉద్యోగులలో క్రమశిక్షణ ఏర్పడుతూంది. పాలకవర్గం, ప్రతిపక్షాలలో ఎవరో ఒకరి అండతో ఇన్నాళ్ళూ పనులు ఎగగొట్టి బలాదూర్‌గా తిరిగి, రాజకీయ నాయకులను మించిన నాయకులుగా వుండినవారు ఈ వుద్యోగస్థులు. ఈనాడు వారందరికీ దిగ్బంధనం అయింది. వేళకు ఆఫీసులకెళ్ళడం, కాళ్ళు కట్టుకొని కుర్చీలో కూర్చోవడం తప్పనిసరి అయింది.

అయితే సామెత ఒకటుంది—గుర్రాన్ని నీటి వద్దకు తీసుకొని వెళ్ళవచ్చుగాని నీరు తాగించలేము అంటారు. అదేవిధంగా యీ ఉద్యోగస్థులు విధిలేక ఆఫీసుల్లో కూర్చుంటున్నారుగాని వీరిచేత పనిచేయించేది ఎట్లా? కచ్చితంగా పనిచేసేవారుంటే, ఈనాటి సిబ్బందిలో సగంమందితోనే పనులు సక్రమంగా, సకాలంలో జరుగుతాయని చాలామంది విశ్వసించే విషయం. అందుచేత ఉద్యోగులంతా ఆఫీసులకు హాజరవడంలో పరిస్థితి మెరుగుపడినా, తగినంత ప్రయోజనం లేకుండా పోయింది. జిల్లాలోనూ, తాలూకాల్లోను ఇంకా అధ్వాన్న పరిస్థితులు చక్కబడలేదని వార్తలు వస్తున్నాయి.

**మా హైదరాబాదు విలేఖరి**

కాని ఎప్పుడూ అణగారిన అగ్నిపర్వతాలుగావుండే విద్యార్థిలోకం, ఉపాధ్యాయ బృందంలో పెద్దమార్పు కనపడుతూంది. అయినదానికి కానిదానికి రభసచేసే యీ వర్గం తమతమ కర్తవ్య నిర్వహణకు దీక్షగా పనిచేస్తున్నారు. పరీక్షలు మార్చిలోనే జరిపేదుకు వీలుపడేట్లుగా పాఠాలు పూర్తిచేయాలని ఉపాధ్యాయసంఘాలు నిర్ణయించుకున్నాయి. ఆమోదయోగ్యమయిన యీ వైఖరికి వారిని అభినందించవలసినదే. విద్యార్థులు కూడా తమ చదువులపట్ల చాలా శ్రద్ధ కనపరుస్తున్నారు.

రెండేళ్ళక్రితం విద్యారంగంలో ప్రబలిన క్రమశిక్షణా రాహిత్యం చూచినవారికి రాబోయే యువతరం భవిష్యత్తు నిరాశాజనకమయింది. ఈనాడు వారేనా వీరు-అనిపించే మార్పు కనబడుతుంది. దీనికి దోహదమిచ్చింది అత్యవసర పరిస్థితి.

అయినా ప్రభుత్వ ఉన్నతోద్యోగులలో మార్పురాలేదు. డ్యూటీకోసం చేయడమే గాని, బలహీనవర్గాలకు సాంఘిక న్యాయం చేకూర్చడం తమ కర్తవ్యంగా భావించడం జరగడంలేదు. ఎక్సిబిటీకోసం బంజర్ల పంపకాలు, ఇళ్ళస్థలాల పంపకాలు జరుగుతున్నాయిగాని నూతనసమాజ నిర్మాణానికి కృషిచేయాలనికాదు. అందుకే ప్రభుత్వ యంత్రాంగంలో ఎందరికో ఉద్వాసన చెప్పడం జరుగుతూంది. అదికూడా చురుకుగా సాగడంలేదు; మనస్ఫూర్తిగా సాగడంలేదు.

ఇక ప్రజారంగంలో ప్రతిపక్షాలు భయభ్రాంతులయారు. ఫలితంగా కొందరు ఆయా పార్టీలనుండి దిగజారుకొన్నారుకూడా! కాని చాలమందికి నోళ్ళు మూసుకొనిపోయాయి. అత్యవసరపరిస్థితిలో ఏది శాసన విహితమో, ఏది కాదో నిర్ణయించుకోలేకపోయారు; కర్తవ్యతా మూఢులయ్యారు.

కాని పాలకవర్గంలో ఉన్నవారిలో చైతన్యం కనబడుతుందేమో అంటే అదీ ప్రశ్నార్థకమయింది. ఎంతసేపూ ప్రధాని 20 సూత్రాల పథకం ప్రచారంచేయడమే ప్రభుత్వకార్యత అయినట్లు కనపడుతుంది. ప్రదేశ్ కాంగ్రెసు మందకొడిగా వుంది. అసమ్మతి వర్గానికి పక్షవాతం వచ్చింది; ప్రధానికి సన్నిహితులయే మహదవకాశం కోల్పోయింది. వారి నాయకుడు బ్రహ్మానందరెడ్డికూడా వివేకయుతమయినమార్గం చూడలేకపోయాడు.

అందుచేత ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు చికమాచనేని హుటాహుటి ఢిల్లీ వెళ్ళారు ప్రధానిని కలుసుకున్నారు. ఇంతకూ కాంగ్రెసు అధ్యక్షుడు బారువాకు ఆంధ్రప్రదేశ్‌లో వున్న మందకొడి తనానికి సంజాయిషీ చెప్పుకోడానికి వెళ్ళాడట.

కేంద్రనాయకులు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు పునర్నిర్మాణంగూర్చి యోచిస్తున్నారని వార్తలు వస్తున్నాయి. చికమాచనేనికి మంత్రి కావాలనే ఆరాటం మళ్ళీ ప్రబలిందట. రాజకీయవర్గాల ఆలోచనలో మంత్రివర్గ పునర్నిర్మాణం సంభవంగా కనిపిస్తుంది. మరి సంతర్పణ జరిగితే తన వరకు రాకపోతుందేమోనని చికమాచనేని తాపం.

ప్రత్యేక తెలంగాణ మహోద్యమం జయప్రదంగా సారథ్యం వహించిన మంత్రికి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు చేయాలనే సూచన చాలారోజులుగా వుంది. దానితో మరికొన్ని మార్పులు తప్పవుకదా? అంటే కొందరు మంత్రులు ఊడడం, కొందరు పట్టాభిషిక్తులు కావడంకూడా సంభవమని ఊహాగానం. వచ్చే కొద్దిరోజుల్లో, అత్యవసర పరిస్థితి అడ్డురాకపోతే, ఇది తేలిపోతుంది కూడా.

---

● తెలుగు తెరపై ఒక అసాధారణ ప్రయోగం
● తెలుగు సినిమాకొక నూతన ప్రయోజనం
● దేశదేశాల అభినందనలకు పాత్రం
● వినోదపుపసన్న మినహాయింపు పొందిన చిత్రం

రాష్ట్ర ప్రభుత్వ 'కాంస్యనంది' విజేత

'తీర్పు'

పత్రికలు, విమర్శకులు ముక్తకంఠంతో ప్రశంసించాయి-
ఇక మీ తీర్పుకోసం రాబోతూంది-

1975 అక్టోబరు 1 తేది

నెల్లూరు మాధవ్ లో

ధర సలిసు: 1.00 0.90 0.80 0.50

రూపాయ టికెట్టు సినిమా మొదలయ్యే గంటముందుగా రిజర్వుచేసుకోండి.

ఆహ్వానము

శ్రీమతి చేశెట్టి వనజాక్షమ్మ

జూనియర్ మహిళా కళాశాల
(Sponsored by Lions Club, Gudur)

కోట - నెల్లూరుజిల్లా

29.9.75 మధ్యాహ్నం 3 గంటలకు
విద్యామంత్రి గౌ. శ్రీ యం. వి. కృష్ణారావుగారు
కళాశాల ప్రారంభోత్సవము గావించెదరు.

30.9.75 సాయంత్రం 5 గంటలకు
అంతర్జాతీయ మహిళా వారోత్సవాల సభలు
శ్రీమతి సి. హెచ్. జానకీదేవి
అధ్యక్షతన జరుగును.

1.10.75
పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావుగారు
కళాశాల ఆవరణములో ఆరుబయలు రంగస్థలమునకు శంకుస్థాపన చేయుదురు.

కళాశాల దాతల చిత్రపటములను ఆవిష్కరించెదరు. పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, సమితి అధ్యక్షులు పాల్గొనెదరు. ఎల్లరు విచ్చేసి కార్యక్రమములను జయప్రదమొనర్ప ప్రార్థన.

త్రిపురారి సుందరేశన్ — ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్.
నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి — కాలేజి కమిటి అధ్యక్షుడు.
యం. వెంకటసుబ్బన్న — బి. డి. ఓ. కోట
గణపత్రి బలరామానాయుడు — ఉపాధ్యక్షుడు.
తూపిలి రామరాఘవరెడ్డి — కార్యదర్శి.

# తలలుమార్చే రాజకీయవాదులు పోవాలి!

ఈ వారం మంత్రుల మధ్యస్థు చెప్పుకో వాలంటే చాటూరాత మయ్యేట్టుంది. అన్ని చిలాదు. ఈవారం ఎ.సి వర్ధంతివిశేషాలు మాత్రం యిస్తున్నాము. మిగతావిపైవారం.

**ఏ. సి. వర్ధంతిలో**
**వి. బి. రాజు**

20 తేదీ సాయంకాలం ఎ. సి అష్టమ వర్ధంతి. మేము కదకదకనా వ్యాప్తానే

సాయంత్రం ఎ. సి. విగ్రహం వద్ద సభ: వి. బి. రాజు అధ్యక్షతించి దక్కగా ప్రసంగించారు. ఎ. సి తో తన సాన్ని హిత్యంగూర్చి చెప్తూ, ప్రస్తుత దేశపరిస్థితు లను ప్రస్తావించారు. ఎమర్జెన్సీవల్ల ఉద్యో గుల్లో, విద్యార్థుల్లో, ఉపాధ్యాయుల్లో క్రమశిక్షణ వచ్చిందని; ఇకపాలిసంశాఖలో రావాల్సివుందని; రాజకీయరంగంలోకూడా ప్రక్షాళన జరగాలని; తలలుమార్చే రాజకీయ వాదులు పోవాలని; అత్యవసర పరిస్థితి

వల్ల, వెంకటరెడ్డి వదమికొంటున్నారు. సమైక్యతకోసం సింహపురిలో సింహంవలె నిల్చి, తన అన్నగారిని గుర్తుకుతెచ్చారు- అన్నారు. ఎ. సి. సంపూజన సమితి పక్షంగా శ్రీ ఎన్. హరిశ్చంద్రారెడ్డి స్వాగతించారు.


చివర్న సినీగాయకులు పి. బి. శ్రీనివాస్, వసంత సినీ గానకచేరి ఆసాన్ని బాగా ఆకర్షించింది.

—

## ముఖ్య ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది సెప్టెంబరు 45 పార్టనర్ షిప్ యూనిట్ ప్రకారము తెలియజేయునదేమనగా- నేనున్ను కారంశెట్టి వెంకటేశ్వర్లు, గొల్ల లక్ష్మీనారాయణ, వాకం రమణయ్య, గుబ్బ వెంకటేశ్వర్లు, మెంటా రమణయ్య, తిరివిం రమణయ్య, కారంశెట్టి వెంకట్రామయ్య, మండికంటి రామసుబ్బయ్య- అను మేము తొమ్మిదిమందిమి కలిసి శ్రీ గిరి పైనాన్సు కార్పొరేషను అనుపేరుతో పాలిభాగముగా వ్యాపారము చేయుచుంటినాము. పిరిలో కొంతమంది భాగస్తులు వర్తకములు సరి అయినవి కానందువలన వారికి నాకు అభిప్రాయ భేదములు యేర్పడెను. కాన వీరిలో కలిసి వ్యాపారము చేయుటము వల్లా శ్రేయస్కరము కానికరమని నేను నాకు వున్న సుమారు 1/3 వ భాగమును శ్రీ మండికంటి రాధాకృష్ణయ్య గారికి 7-7-76 తేదిన అందరి భాగస్తుల అనుమతితో బ్రాసిచ్చియున్నాను పైవిధి కావున 7-7-76 తేది నుండి శ్రీ గిరి పైనాన్సు కార్పొరేషను నకు నాకు ఏలాంటి సంబంధములేదు.

ఇట్లు,
**కె. పి. వెంకటేశ్వర్లు**
బాలాజీనగర్ - నెల్లూరు-2



ఎ. సి. అష్టమ వర్ధంతిలో ప్రసంగిస్తున్న వి. బి. రాజు. మంత్రి ఆనం వెంకటరెడ్డి, వెన్నెలకంటి రాఘవయ్య, మంత్రి భాట్టం శ్రీరామమూర్తి వేదికమీద వున్నారు.

వున్నాము- దాపోయిన దినాన్ని ఉత్సవాలతో, దుర్దిపాలంకరణల్లో, తిప్పెట్లు కొట్టు అవిజయ ధ్వానాల్లో జరపడం సందర్భోచితంగాదని. కానీ అది యథా ప్రకారం జరుగుతూనే వున్నాయి. సరే, పోనివ్వండి. ఉదయం ఎ సి సమాధివద్ద పూజలు, భజనలు; మధ్యాహ్నం వి. ఆర్. హైస్కూలు మైదానంలో అన్నదానం యథావిధిగా జరిగాయి.

దొంగవ్యాపారులకు, స్టోమరిపోతులకు యిబ్బందిగా వుండేకాని, సామాన్యుడికి హాయిగా వుందని అన్నారు.

భాట్టం శ్రీరామమూర్తి-కదంవల్ల ఎ సి.కి గొప్పతనం రాలేదు; పదవినుండి దిగిపోయిన తర్వాతనే ఆయన పెద్దవాడయ్యాడు. సంజీవయ్య మంత్రివర్గంనుండి వైదొలగిన తర్వాత ఆయన నిల వెత్తున పెరిగాడు. ఆయన అడుగుజాడల్లో, భరతుడి


## వెంటనే పొందండి


ఇంటర్నేషనల్ ట్రాక్టరుకొరకు వేచియుండవలసిన పనిలేదు. రైతుసోదరులారా లాభసాటియైన పద్ధతిలో ఇంటర్నేషనల్ ట్రాక్టరును వెంటనే మావద్ద పొందండి

మీరు ఇంటర్నేషనల్ ట్రాక్టరుకొరకు ప్రపంచబ్యాంకు పథకము క్రింద పెట్టుకున్న దరఖాస్తు ప్రకారము వెంటనే ట్రాక్టరు లభించుటలేదు. ట్రాక్టరుకొరకు వేచియుండుట ఎంతకష్టమో మాకు తెలుసు.

నార్మల్ స్కీముక్రింద ల్యాండ్ మార్టిగేజ్ బ్యాంకుల సహకారముతో, లాభసాటియైన అనుకూలమైన పద్ధతులతో ఇంటర్నేషనల్ ట్రాక్టరును వెంటనే మాతో సంప్రదించి మావద్ద పొందండి

**బాలాజీ ఏజన్సీస్ అండ్ ఇండస్ట్రీస్**
ఫోను: ఆఫీసు: 1019, రెసిడెన్సు: 765
15/529 ఆర్. ఆర్. స్ట్రీట్
(ఉయ్యాలకాలవరోడ్డు)
నెల్లూరు-524001.






పిల్లలు ఆరోగ్యంగా వుండాలంటే పుష్టికరమైన ఆహారాన్నివ్వాలి. అలాగే పైరు మొక్కలకు నత్రజని, భాస్వరం, పొటాష్‌లతో కూడిన పోషక పదార్థాలు అందచేయాలి. అప్పుడే పంటదిగుబడులు బాగుంటాయి, రాబడి ఎక్కువౌతుందికూడా.

ప్రస్తుతం ఎరువుల ధరలు పెరిగిపోయిన మాట వాస్తవమే. అందుచేత ఖర్చులు తగ్గించుకోడానికి పైర్లకు యూరియా మాత్రమేవేస్తే సరిపోదాలని మీలో కొందరు అనుకోవచ్చు. కాని యూరియా మాత్రమే వేస్తే...పైరు మొక్కల్లో చీడలు, తెగుళ్ళ నిరోధక శక్తి తగ్గిపోతుంది. అంతేకాదు పైరు నిటారుగా నిలబడి తట్టుకునే శక్తిని కూడా కోల్పోతుంది. భూసారం కూడా క్రమేణా తగ్గి పంటదిగుబడులు క్షీణించిపోతాయి.

భాస్వరం, పొటాష్‌లు వాడినపుడే మొక్కలు నత్రజనిని గ్రహించుకోగలుగుతాయి. ఈ మూడు పోషక పదార్థాలు వాడితే పైరు మొక్కలు బాగా ఎదిగి, అధికరాబడినిచ్చి, అధిక లాభాలు వస్తాయి. ఈ విషయాన్ని ఋజువుచేసిన పరిశోధనా ఫలితాలను పరిశీలించండి.

| వరిపంట వేసిన పోషక పదార్థాలు | ఎకరాకు దిగుబడి (75 కిలోల బస్తాలు) | ఎకరాకయ్యే సాగుబడి ఖర్చు రూ. | ఎకరాకు రాబడి రూ. |
| --- | --- | --- | --- |
| 50 కిలోల నత్రజని | 20 | 1080 | 1500 |
| 50 కిలోల నత్రజని + 25 కిలోల భాస్వరం | 29 | 1255 | 2175 |
| 50 కిలోల నత్రజని + 25 కిలోల భాస్వరం + 25 కిలోల పొటాష్ | 32 | 1305 | 2400 |

పై వివరాలనుబట్టి చూస్తే నత్రజనితోపాటు వరి పైరుకు భాస్వరం పొటాష్‌లను కూడా వేయడంవల్ల అదనంగా అయ్యే ఖర్చు ఎకరాకు రూ. 225/-. అయితే దీనివల్లవచ్చే రాబడి ఒక్క నత్రజనిని మాత్రమేవేస్తే వచ్చిన రాబడికన్నా రూ. 900/- ఎక్కువ. ఇదే విధంగా ఇతర పైర్లకు కూడా విజయ్ 17-17-17 వాడినట్లైయితే అధిక దిగుబడి అధిక లాభాలు పొందవచ్చు.

అధిక దిగుబడులకు అవసరమైన మూడు పోషక పదార్థాలు అంటే నత్రజని, భాస్వరం, పొటాష్‌లు సరియైన పాళ్ళలో వున్న విజయ్ 17-17-17 ఎరువులనే వాడండి. అధిక లాభాలను పొందండి.

VIJAY
MADRAS FERTILIZERS

విజయ్ ఎరువులను గూర్చి విపులంగా తెలుసుకోవాలంటే యీక్రింది చిరునామాకు వ్రాయండి. తగిన సలహాలను, కరపత్రాలను ఉచితంగా మీకు అందచేస్తారు.

ఏరియా మేనేజర్,
మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్,
44, కాంతినగర్ కాలనీ,
హైదరాబాద్-500028




MFL/1044

